# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 15-11-2025 | పేజీలు : 14






10లో

## ఎడపల్లి మండలంలో సహకార సంఘం వారోత్సవాల ప్రారంభం



### చిల్డ్రన్స్ డే సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

# కిడ్స్ విత్ ఖాకీపై అవగాహన

* పాల్గొన్న విద్యార్థులు

ఎల్లారెడ్డి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) : చిల్డ్రన్స్ డే సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఎల్లారెడ్డి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కిడ్స్ విత్ ఖాకీ పలు పాఠశాలల విద్యార్థులకు పోలీసులు రోజు వారీగా నిర్వహించే ముఖ్య విధులపై అవగాహన కల్పించారు. ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ ఎల్లారెడ్డి పట్టణంలోని జీవధాన్ హైస్కూల్‌కు చెందిన పదిమంది విద్యార్థులను డ్రంక్ అండ్ డ్రైవ్ విధులు, 100 డయల్ స్పందన, వివిధ రకాల కేసుల పరిశీలన వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలు దేశ భవితవ్య నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, వారి భద్రత భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని

తరువాయి 7లో

### పదవ తరగతిలో 100 శాతం..

# ఫలితాలే లక్ష్యం

* పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
* వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
* జిల్లా విద్యాధికారి రాజు...



5లో



9లో

* నేటి బాలలే రేపటి పౌరులు
* "కిడ్స్ విత్ కాకి" అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం
* సేఫ్ కామారెడ్డి తో రోడ్డు ప్రమాదాలు తగ్గాలి

# పోలీసులతో పిల్లలు

## : ఎస్పి రాజేష్ చంద్ర

### సహాయం చేయడంలో

# ముందు ఉండాలి...



: ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

భిక్కనూరు, నవంబర్ 14( ప్రజాజ్యోతి) : భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని,

తరువాయి 3లో



## పెద్దమ్మ ఆలయ కళ్యాణ మండపం ప్రారంభించిన
# ఎమ్మెల్యే రమణా రెడ్డి

దోమకొండ, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) : దోమకొండ మండలంలోని సంగమేశ్వర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆహ్వానం మేరకు పెద్దమ్మ దేవాలయ ఆవరణలో నిర్మించిన కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణా రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ముదిరాజ్ సమాజ అభ్యున్నతి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక అవసరాలకు ఉపయోగపడే విధంగా నిర్మించిన కళ్యాణ మండపం గ్రామానికి మరింత మన్నన తెస్తుందని అన్నారు. సమాజం ఏకతాటిపై ఉండి అభివృద్ధి



కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అలాగే బీజేపీ కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

బీబీపేట మండల్, ప్రజా జ్యోతి, నవంబర్ 14 : బీబీపేట మండల కేంద్రంలో శుక్రవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో బీబీపేట పెద్ద చెరువు గంగమ్మ గుడి వద్ద చేపట్టిన చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ 100% రాయితీతో మత్స్య



కార్మికులకు జీవనోపాధి పెంపొందేలా మత్స్య శాఖ ఉచిత చేప పిల్లల్ని పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గంగపుత్ర సంఘ సభ్యులు, పుర ప్రముఖులు, బిబిపేట మండల బిజెపి అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మరియు మండలంలోని వివిధ గ్రామాల కార్యవర్గ సభ్యులు మరియు మండల కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 14, (ప్రజాజ్యోతి) : కామారెడ్డి జిల్లా పలు మండలాల్లో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఆయన సొంత నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ప్రారంభోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనంతో పాటు, కళ్యాణ మండపంను ప్రారంభించారు. అనంతరం భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలతో పాటు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పలు అభివృద్ధి పనుల ఏర్పాటు కోసం పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ఎమ్మెల్యే తనిఖీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో



ఉపాధ్యాయుల కృషి ఎంతైనా అవసరం ఉందని అన్నారు. బావి తరాలకు బాట వేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. బాలుర పాఠశాలలో కంప్యూటర్ వితరణ స్వచ్ఛంద సంస్థను అభినందించారు. కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి,క్యాసం పల్లి, దేవి పేట మండలాల్లో పలుకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు, కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ సంబురాలు

సదాశివనగర్ నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : హైదరాబాద్ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతో సదాశివనగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సి విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలన ప్రజల ఆశీర్వాదాలు ఈ గెలుపు విజయాన్ని అందించాయని అన్నారు. అదేవిధంగా ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ ఆదేశాల మేరకు నియోజకవర్గ నాయకులు జూబ్లీహిల్స్ ప్రచారంలో నవీన్ యాదవ్ గెలుపు కోసం పార్టీ ఆదేశాల మేరకు పనిచేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ లో విజయడంకా మోగించడంతో నాయకులు కార్యకర్తల ఆనందాలతో సంబరాలు చేసుకున్నారని అన్నారు. ఈ విజయమే హద్దుగా రానున్న స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఘన విజయం
## గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 14. (ప్రజాజ్యోతి) : శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ ఘనవిజయం సాధించగా కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీసులో కాంగ్రెస్ ఘన విజయం సాధించగా పెద్ద ఎత్తున సంబరాలు మిఠాయిలు తినిపించుకుంటూ నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్న తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టి కాంగ్రెస్ పార్టీకి ఘన విజయాన్ని అందించారని మాజీ మున్సిపల్ చైర్మన్



గడ్డం ఇందుప్రియా అన్నారు దొరల పాలన పోయి ప్రజాపాలన వచ్చింది. ఈరోజు కైనా ప్రజలు న్యాయం వైపు ఉన్నారు అని తెలిపారు. నవీన్ యాదవ్ కి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,ఉర్దొండ వనిత రవి, జూలూరు సుధాకర్, తాటి ప్రసాద్, చాట్ల వంశీ, పిడుగు సాయిబాబా, మామిళ్ళ రమేష్, గడ్డమీది మహేష్, సుగుణ, రంగా రమేష్, గడ్డం సురేందర్ రెడ్డి,నరసొల్ల మహేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

గాంధారి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని మహాదేవ్‌పల్లి గ్రామ అంగన్‌వాడి కేంద్రంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు అర్పించి, పాలాభిషేకం చేస్తూ నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ భారతి, సూపర్వైజర్ స్వరూప హాజరై పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంగన్‌వాడి టీచర్ల సమన్వయంతో నిర్వహించిన ఈ వేడుకలకు పిల్లల తల్లులు కూడా హాజరై పాల్గొన్నారు.



# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




భిక్కనూరు, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు మండలంలోని సిద్ధార్థ విద్యాలయంలో నవంబర్ 14 చాచా నెహ్రూ పుట్టినరోజును పురస్కరించుకుని, పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు చాచా నెహ్రూ మరియు సమాజ సేవకులైన పోలీస్, డాక్టర్, ఆర్మీ,మదర్ తెరిసా, లాయర్,టీచర్ వంటి వేషధారణలోను తో అందరినీ ఆకట్టుకున్నారు మరికొందరు మన భారత సంస్కృతి సంప్రదాయాలైన నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి సుధాకర్ విద్యార్థులను ఉద్దేశించే మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి భావి భారత నిర్మాణానికి పునాదులని, మెరుగైన సమాజాన్ని నిర్మించడానికి విద్యార్థి దశ నుండే వారిలో మంచిని పెంపొందించే దిశగా ఉపాధ్యాయులంతా కృషి చేస్తున్నామని, దానికి అనుగుణంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరవుతూ, విద్యాబుద్ధులతోపాటు సమాజం పట్ల అవగాహన తో ముందుకెళ్తూ రేపటి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లింగాల శ్రీకాంత్ గౌడ్,మరియు మోహన్ గౌడ్, రవి మూదం, బాబు బీరయ్య, సర్దార్, కల్పనా, శైలజ, నర్సరీన్,సంధ్యా శ్రీవాణి పాల్గొన్నారు.



## మైనారిటీ పాఠశాలలో బాలల దినోత్సవం

ఎల్లారెడ్డి, నవంబర్ 14(ప్రజా జ్యోతి) : ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం భారత రాష్ట్ర తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ రఫత్ ఆధ్వర్యంలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశ స్వాతంత్రోద్యమంలో జవహర్లాల్ నెహ్రూ పాత్ర, ప్రధానిగా దేశానికి అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు. జాతీయ నాయకుల జీవిత చరిత్రను తెలుసుకొని విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ బాలరాజు, ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ఖాజా, గంగాధర్, శేఖర్, నాగరాజు, సంతోష్, అనురాధ, శ్రీదేవి, జ్యోతి, రిజ్వానా బేగం, డిప్యూటీ వార్డెన్ నబీ , సిబ్బంది పాల్గొన్నారు.

## పిఎం చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం




కామారెడ్డి రూరల్, నవంబర్ 14, ప్రజా జ్యోతి : బాలల దినోత్సవం సందర్భంగా పిఎం చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా విద్యార్థులకు ఆటలు ఆడిపించడం జరిగింది. శుక్రవారం బాలల దినోత్సవ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం అనంతరం వచ్చినటువంటి తల్లిదండ్రులు సమక్షంలో పిల్లలకు బహుమతి ప్రధానం చేశారు. గ్రామ పెద్దలు తల్లిదండ్రులను ఉద్దేశించి ఉపాధ్యాయుల కృషిని అభినందిస్తూ ఇంటి వద్ద పిల్లలు చదువుకునేట్లు పిల్లల తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు మాజీ సర్పంచులు ఆనంద్ రావు, రామా గౌడ్, ఎక్స్ ఎంపిటిసి రాజ గౌడ్, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.. గ్రామ పెద్దలు తల్లిదండ్రుల ఉద్దేశించి ఉపాధ్యాయుల కృషిని అభినందిస్తూ ఇంటి వద్ద పిల్లలు చదువుకునేట్లు ప్రోత్సాహం ఇవ్వాలని కోరడమైనది.

# సహాయం చేయడంలో ముందు ఉండాలి

### : ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

భిక్కనూరు, నవంబర్ 14( ప్రజాజ్యోతి) : భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని,







కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి డీప్ అనే ఒక స్వచ్ఛంద సంస్థ సహకారంతో పాఠశాలకు ఐదు కంప్యూటర్లను వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు విద్యతో పాటు, అన్ని రంగాలలో ముందుండి నేటి పోటీ ప్రపంచానికి అనుకూలంగా చదువులో సత్తా చాటాలని, అనుకున్న లక్ష్యాలను చేరుకొని, ఉన్నదాంట్లో ఇతరులకు సహాయం చేసే గుణాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా సమాజంలో వెనుకబాటుతనాన్ని పూర్తిగా తుడిచివేయచ్చు అన్నారు. అదేవిధంగా పాఠశాల ఏటీఎం ల్యాబ్ ను సందర్శించి విద్యార్థులు తయారుచేసిన వినూత్నమైన ప్రయోగాలను తిలకించి విద్యార్థులను అభినందించాడు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి రాజగంగారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసనా దేవి, పాఠశాల ఎన్సిసి అధికారి అనిల్ కుమార్ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గాంధారిలో కాంగ్రెస్ సంబరాలు

### ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు ఘన శుభాకాంక్షలు

గాంధారి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆనందోత్సాహాల మధ్య సంబరాలు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ విజయం సందర్భంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకుంటూ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే ఉత్సాహం, ఐక్యతతో పార్టీ ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని శ్రేణుల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల తరపున ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పార్థివ దేహానికి నివాళులు బాధిత కుటుంబాన్ని

## ఓదార్చిన తానాజీ రావు

గాంధారి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ తండ్రి తెల్లవారుజామున చనిపోయారు.. విషయం తెలుసుకున్న గాంధారి మాజీ జడ్పీటీసీ శుక్రవారం రోజు వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ తానాజీ రావు, గండివేట్ మాజీ సర్పంచ్ అబ్దుల్



ఫారుక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడోళ్ళ గంగాధర్, మాజీ కోఆప్షన్ మెంబెర్ ముస్తఫా, శివరాజ్, అంజి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మారుతి సుజుకి కొత్త కార్ ఆవిష్కరణ





సదాశివనగర్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) : కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంలో వరుణ్ మోటార్స్ మారుతి సుజుకి కంపెనీకి చెందిన విక్టోరియాస్ కారును శుక్రవారం షోరూమ్ మేనేజర్లు ఆవిష్కరించారు. పట్టణ ప్రాంతాల వారికి అనుకూలంగా మరింత తొందరగా సర్వీస్ ఇవ్వాలని ఉద్దేశంతో సదాశివనగర్ లో వరుణ్ మోటార్స్ షోరూమ్ గతంలో ఏర్పాటు చేశారు. కొత్తగా షోరూంలో విక్టో రియాస్ కార్ అందుబాటులో ఉంటుందని దీని ప్రారంభ ధర 13.50 లక్షల నుండి ఉందన్నారు. మారుతి కార్స్ అన్ని రకాల మోడల్స్ అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ అదనపు ఎస్ఐ సైదిక్, మాజీ ఎంపీటీసీ బిరయ్య, సేల్స్ మేనేజర్ మురళి, సర్వీస్ మేనేజర్ లు నవీన్, సునీల్, ప్రశాంత్ పాల్గొన్నారు



## ఎల్లారెడ్డి మోడల్ స్కూల్లో స్వయంపాలన దినోత్సవం

ఎల్లారెడ్డి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) : ఎల్లారెడ్డి మోడల్ స్కూల్లో శుక్రవారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. దివంగత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భంగా మోడల్ స్కూల్లో స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ విద్యార్థులు సానియా, మధుమిత, ప్రజ్ఞ్య, వసంత, పాఠశాల ప్రిన్సిపల్ గాంధీ అధ్యాపకులు జహంగీర్ ప్రియదర్శిని రాజశేఖర్ లక్ష్మణ్ సింగ్ విద్యారమణ తదితరులు ఉన్నారు.



## గజ్యా నాయక్ తండా ఎక్స్ రోడ్ లోని కాంగ్రెస్ సంబరాలు

మాచారెడ్డి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబీర్ అలీ ఆదేశాలనుసారం మాచారెడ్డి ఎక్స్ రోడ్ గజ్య నాయక్ తండా గ్రామంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్, మాచారెడ్డి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య శంకర్ నాయక్, మరియు గ్రామ అధ్యక్షులు భూక్య బన్సీలాల్ నాయక్, కాకుల గుట్ట గ్రామ అధ్యక్షులు తిరుపతి నాయక్, ప్రకాష్ నాయక్, బోయిని శ్రీనివాస్, భూక్య బొట్టు రవి నాయక్ శ్రీధర్ రావ్, భూక్య రవీందర్ నాయక్, శ్రీనివాస్ చారి, శ్రీరామ్, అజీజ్, భిక్షపతి నాయక్, మహీందర్ నాయక్, రెడ్డి నాయక్, పర్శరామ్, తీర్ప నాయక్, వెంకటి మాచారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# గాంధారి పోలీసుల ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే 'కిడ్స్ విత్ ఖాకీ' కార్యక్రమం

గాంధారి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : చిల్డ్రన్స్ డే సందర్భంగా గాంధారి పోలీస్ విభాగం శుక్రవారం 'కిడ్స్ విత్ ఖాకీ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ ఆంజనేయులు సమన్వయంతో చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమం విద్యార్థుల్లో పోలీసు శాఖపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా సాగింది. ఉదయం నెహ్రూ చెరస్తా వద్ద పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ డెమో నిర్వహించి, రోడ్డు భద్రతపై విద్యార్థులకు ప్రాధమిక సూచనలు అందించారు. అనంతరం ట్రాఫిక్ పాయింట్ వద్ద ట్రాఫిక్ రూల్స్, రోడ్డు మీద పాటించాల్సిన జాగ్రత్తలపై పోలీస్ అధికారులు ప్రాక్టికల్ గా అవగాహన కల్పించారు. తరువాత పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ, కేసుల నమోదు విధానం, స్టేషన్‌లో అనుసరించే ప్రక్రియలు, సిబ్బంది విధి నిర్వహణ వంటి అంశాలపై అధికారులు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్లో బాలల దినోత్సవం:సిఐ

* బాలల దినోత్సవం సందర్భంగా సిఐ సంపత్ కుమార్ విద్యార్థుల్లో అవగాహన



భిక్కనూరు, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు పోలీసు రక్షణ వ్యవస్థ పట్ల, చట్టం పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశంతో భిక్కనూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది . ఈ సందర్భంగా సిఐ సంపత్ కుమార్, ఎస్ఐ ఆంజనేయులు విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ, చట్టాలు, మహిళా రక్షణ కొరకై చట్టంలో ఉన్న వెసులుబాటులను గురించి అవగాహన కల్పించారు. బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ సందర్శనతో ఒక వినూత్నమైన అనుభవాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐ సంపత్ కుమార్ మాట్లాడుతూ.... ఎవరూ కూడా పోలీస్ అంటే భయపడకూడదు అని, ప్రజారక్షణ కొరకే పోలీస్ వ్యవస్థ ఏర్పడిందని, ముఖ్యంగా మహిళలు మరియు బాలల భద్రత కొరకు ఏ సమయంలోనైనా పోలీసులను ఆశ్రయించవచ్చని, ఏటువంటి ఇబ్బందికర వాతావరణం ఏర్పడ్డ వెంటనే 100 ద్వారా ధైర్యంగా పోలీసులకు ఫోన్ చేసి సమస్యను తెలియజేయాలని, ముఖ్యంగా మహిళ రక్షణ కోసం భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాలు దిశా యాప్, షీ టీమ్స్ వంటి వాటిని విద్యార్థినిలకు కులంకుశంగా వివరించడం జరిగింది. ఏటువంటి సమస్య వస్తే ఎవరిని సంప్రదించాలో స్పష్టంగా వివరించారు. అదేవిధంగా బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, లైంగిక వేధింపులు వంటి అరాచకాలపై విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండి ఎవరికి భయపడకుండా సమస్యను తల్లిదండ్రులతో లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని, పోలీస్ స్టేషన్ అంటే పిల్లల్లో ఉన్న భయాన్ని, ప్రశ్నలకు సీఐ సంపత్ కుమార్ ఓపికగా సమాధాన్ని ఇస్తూ, వారిలో పోలీసు వ్యవస్థ పట్ల మరింత అవగాహనను నమ్మకాన్ని పెంపొందించారని, కేజీవీబీ స్పెషల్ అధికారి హరిప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కును చించేసిన సి డి సి చైర్మన్

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : కామారెడ్డి జిల్లా సదాశివనగర్ సిడిసి చైర్మన్ ఇర్షాదొద్దీన్ తన సోదరికి సంబందించిన సీఎం సహాయ నిధి చెక్కును చించేసి ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. ఇర్షాదుద్దీన్ చెల్లెలు నేహా బేగం 2024లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయమై దీర్ఘకాలంగా చికిత్స పొందుతూ చనిపోయింది. చికిత్సకు 32 లక్షలు ఖర్చు



కావడంతో సీఎంఆర్ఎఫ్ క్లెయిమ్ చేశారు. అయితే ఆ కుటుంబానికి కేవలం 60 వేలు మాత్రమే రావడంతో చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 32 లక్షలకు దరఖాస్తు చేస్తే కేవలం 60 వేలు రావడంతో ఆ చెక్కు తమకు అవసరం లేదని చించేసి తన ఆవేదనను వెళ్లగక్కారు. అయితే అధికార పార్టీ సిడిసి చైర్మన్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు చించేయడం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. అధికార పార్టీలో బాధ్యతగల పదవిలో ఉన్న వ్యక్తికే ఈ విధంగా ఉంటే సామాన్యుల పరిస్థితి ఏంటని స్థానికులు మాట్లాడుకుంటున్నారు,

# విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ

మాచారెడ్డి, నవంబర్ 14.(ప్రజా జ్యోతి) : దేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులు బాలల దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఒకరోజు విద్యార్థులకు పాఠాలను బోధించారు. మాచారెడ్డి మండల కేంద్రంలోని సెయింట్ జాన్స్ స్కూల్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఏడవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. విద్యార్థులకు పాఠాలను బోధించారు. అలాగే డి ఈ ఓ గా ఏడో తరగతి విద్యార్థి మహేంద్ర నాథ్,ఎంఈఓ. గా ఏడవ తరగతి విద్యార్థి పి కళ్యాణ్ గౌడ్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ మోక్ష. మరియు వ్యాయామ ఉపాధ్యాయులుగా




ఉపాధ్యాయులుగా,మారి విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ గౌడ్ ఉపాధ్యాయులు రమేష్, ప్రవీణ్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు విద్యార్థుల యొక్క భవిష్యత్తు తరగతి గదులలో నిర్మించబడుతుందని, మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్య దేవోభవ అని ఉపాధ్యాయులకు సమాజంలో అత్యున్నత స్థానం ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి లో ప్రతిభ దాగి ఉంటుందని కావున విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చాలని ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపు నిచ్చారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో 100 శాతం ఫలితాలే లక్ష్యం

* **పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు**
* **వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ**
* **జిల్లా విద్యాధికారి రాజు...**

నాగిరెడ్డిపేట్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే విద్యార్థులను ఉపాధ్యాయులు సన్నద్ధం చేస్తున్నామని జిల్లా విద్యాధికారి రాజు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నారని,కస్తూర్బా గాంధీ,ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు విద్యార్థులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని,విద్యార్థులు కష్టపడి, ఇష్టంగా చదివి విజయం సాధించాలని సూచించారు.జిల్లాలో ఈ విద్యాసంవత్సరంలో 12 వేల 126 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక






పరీక్షలకు సమాయత్తం అవుతున్నారు. దీనికోసం 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుకు సిద్ధం చేస్తున్నామని,జిల్లాలో గత విద్యాసంవత్సరంలో పదవ తరగతిలో 96శాతం ఉత్తీర్ణత సాధించామని,ఈ విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.పదవ తరగతి పరీక్షా రుసుము నవంబర్ 20 తేదీ వరకు అవకాశం ఉందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.పదవ విద్యార్థులకు జనవరి 10తేదీవరకు 100శాతం సిలబస్ పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.పదవ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని,విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు అధ్యాపకులు చదువులో వెనుకబడ్డ విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు.అనంతరం దసరా సెలవుల్లో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన 23 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు జిల్లా విద్యాధికారి సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాంప్రసాద్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రాంరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ లక్ష్మీ ,ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



# జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం పట్ల కాంగ్రెస్ సంబరాలు

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 14, (ప్రజాజ్యోతి) : కామారెడ్డి జిల్లా దోమకొండ. జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకోవడం పట్ల దోమకొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సంబరాలను నిర్వహించుకున్నారు. గాంధీ చౌరస్తా వద్ద టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాయని వారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఉప ఎన్నిక ఫలితాలు శుభ సూచకమని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ , డీసీసీ కార్యదర్శి అబ్రబోయిన స్వామి, కదిరి గోపాల్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ శంకర్ రెడ్డి, నాయకులు షమ్మీ, పులబోయిన రమేష్, బాల్ రాజు నాగారపు లింగం, బట్టి రాములు, మహ్మద్, రసూల్, అంజయ్య, నయీం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

* **నివాళులర్పించిన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ**

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో స్వతంత్ర సమరయోధుడు మన భారత తొలి ప్రధానమంత్రి జోహార్ లాల్ నెహ్రూ గారి జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,ఉర్దొండ వనిత రవి, జూలూరు సుధాకర్, తాటి ప్రసాద్, చాట్ల వంశీ, పిడుగు సాయిబాబా, మామిళ్ళ రమేష్, గడ్డమీది మహేష్, సుగుణ, రంగా రమేష్, నరసొల్ల మహేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధారిలో సొసైటీ వార్షికోత్సవ సంబరాలు జెండా ఆవిష్కరణ

గాంధారి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : గాంధారి సహకార సొసైటీ వార్షికోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏడు రంగుల జెండా ఆవిష్కరణలో భాగంగా జెండాను సొసైటీ చైర్మన్, డీసీసీబీ & ఐడీఎంయస్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డైరెక్టర్ పెద్ద భూరి సాయికుమార్ ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఉదల్ సింగ్, స్థానిక మాజీ సర్పంచ్ మమ్మాయి



సంజీవ్, సొసైటీ డైరెక్టర్లు తద్వాయి సంతోష్, శివాజీ రావు, రాథోడ్ నెహ్రూ, పోశయ్య, స్థానిక సొసైటీ సీఈఓ సాయిలు, బస్సి నరేందర్, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బీబీపేట మండలంలో స్వయం పరిపాలన దినోత్సవం

బీబీపేట మండల్, ప్రజా జ్యోతి, నవంబర్ 14 : బీబీపేట మండల కేంద్రంలో వివిధ పాఠశాలలో శుక్రవారం దివంగత మాజీ ప్రధాని జీవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవం పురస్కరించుకొని మండలంలోని వివిధ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా టి ఎస్ ఎన్ ఆర్ ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత నిర్మాణానికి పునాదులు అని, మెరుగైన సమాజాన్ని నిర్మించడానికి విద్యార్థి దశ నుండి వారిలో మంచిని పెంపొందించే దిశగా ఉపాధ్యాయులంతా కృషి చేస్తున్నారని విద్యార్థులు విద్యా బుద్ధులతో పాటు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండి రేపటి భవిష్యత్తుకు మంచి బాటలు వేయాలని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## గౌడ సంఘ కళ్యాణ మండపంకు భూమి పూజ

బీబీపేట్ మండల్, ప్రజా జ్యోతి, నవంబర్ 14 : బీబీపేట మండలంలో గల ఉప్పరపల్లి గ్రామంలో గౌడ సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు తన స్వంత నిధులతో నిర్మించే కళ్యాణ మండప భవన నిర్మాణం కోసం శుక్రవారం కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి భూమి పూజ నిర్వహించడం. జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తాను కృషి చేస్తానని సంఘ అభివృద్ధి జరుగుతే గ్రామం అభివృద్ధి జరుగుతుందని గ్రామాలు అభివృద్ధి అవుతాయని గ్రామాల అభివృద్ధితోనే ఈ సమాజం అభివృద్ధి జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ గౌడ సంఘ సభ్యులు పుర ప్రముఖులు మరియు బిబిపేట మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మరియు వివిధ గ్రామాల కార్యవర్గ సభ్యులు మరియు మండల బిజెపి కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన ఆర్డీవో



నాగిరెడ్డి పేట్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుపై శుక్రవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణా సంచాలు కాల్చి సంబరాలు చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి విశ్వాసం ఉందని,ఉపఎన్నిక రుజువు చేసిందన్నారు.నవీన్ యాదవ్ 24 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందడం తో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగింది అన్నారు.రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో తిరుగులేదు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కిష్టయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్,మైనారిటీ అధ్యక్షుడు ఇమాం,యూత్ అధ్యక్షుడు శ్రీరాం గౌడ్,ఎల్లారెడ్డి నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షుడు గులాం హుస్సేన్,నాయకులు సురేందర్ గౌడ్, ఫారూఖ్,శేఖర్,నర్సింహారెడ్డి,షాహీద్ పాషా,జీవరత్నం,హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రోజీవాడి ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



కామారెడ్డి రూరల్, నవంబర్ 14, ప్రజా జ్యోతి : , ఇస్రోజీవాడి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఎంతో ఉత్సాహంగా, సందడిగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం నవంబర్ 14న జరుపుకునే బాలల దినోత్సవాన్ని ఈసారి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు కలిసి నిజమైన పండగలా జరిపారు. ఉదయం విద్యార్థుల ర్యాలీతో కార్యక్రమానికి శుభారంభం జరిగింది. "బాలలే దేశ భవితవ్యం", "పాఠశాలకు రండి – భవిష్యత్తు నిర్మించండి" వంటి నినాదాలతో విద్యార్థులు గ్రామ వీధుల్లో తిరిగి అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు హాజరయ్యారు. ఉపాధ్యాయులు దీపప్రజ్వలన చేసి చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించారు. విద్యార్థులకు నెహ్రూ జీవిత చరిత్ర, ఆయన పిల్లలపై ఉన్న ప్రేమ గురించి ఉపన్యాసం ఇచ్చారు.తదుపరి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు, కవితలు, కథలు, నాటికలు, యోగా ప్రదర్శనలు చూసి తల్లిదండ్రులు, అతిథులు హర్షం వ్యక్తం చేశారు. క్లాస్‌వైజ్ గా నిర్వహించిన డ్రాయింగ్, క్విజ్, ఎస్సే రైటింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ "బాలల దినోత్సవం పిల్లల సృజనాత్మకత, ప్రతిభను వెలికితీయడంలో మంచి వేదిక. మా పాఠశాలలో విద్యతో పాటు నైతిక విలువలు, ఆటలు, కళలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నాం. గ్రామ ప్రజల సహకారం మా పాఠశాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతోంది" అని అన్నారు.మాజీ సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలు నాణ్యమైన విద్యతో ముందుకు సాగాలని, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసే దిశగా గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ తోడ్పడుతుందని తెలిపారు.కార్యక్రమం ముగిసిన తరువాత పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేయగా, అతిథులను పాఠశాల ధ్యక్షులు సన్మానించారు. పాఠశాల మొత్తం పండగాంతరంలో కళకళలాడింది. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ రంజిత జ్యోతి మౌనిక ఆయమ్మ సావిత్రి అంగన్వాడి టీచర్లు కృపారాణి భార్గవి భాగ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన ఆర్డీవో



నాగిరెడ్డి పేట్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): అక్కంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టి బిల్లు రాలేదని ఫ్లెక్సీ పెట్టి నిరసన తెలిపిన లబ్ధిదారుల ఇంటిని శుక్రవారం ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి సందర్శించి పరిశీలించి ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి గ్రామసభలను పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేయమని ఆదేశించడంతో అక్కంపల్లి గ్రామంలోని గ్రామా సభలో ఈశ్వరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టవచ్చని తెలుపడంతో ప్రభుత్వ నిబంధనలకు ముందే బేస్మెంట్ నిర్మాణం చేపట్టి ఇంటి నిర్మాణం చేపట్టింది. కాగా పంచాయితీ కార్యదర్శి కిష్టయ్య లబ్ధిదారులకు ఈ బేస్మెంట్ నిర్మాణంపై పనులు చేపడితే బిల్లులు రావని తెలిపిన ఇంటి నిర్మాణం చేపట్టిందని అందువలన బిల్లులు రావడం లేదని తెలిపారు.కాగా ప్రభుత్వ నిబంధనల అనుగుణంగా ఇంటి నిర్మాణం చేపట్టానని ప్రభుత్వం బిల్లులు అందించేలా చూడాలని లబ్ధిదారురాలు ఆర్డీవోను కోరారు.ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని లబ్ధిదారురాలోకి ఆర్డీవో భరోసా అందించారు. ఆర్డీవో వెంట తహాశీల్దార్ శ్రీనివాస్ రావు,ఎంపీడీఓ లలితా కుమారి,హోసింగ్ ఏఈ సందీప్,ఆర్ ఐ మహమ్మద్,పంచాయితీ కార్యదర్శి కిష్టయ్య కాంగ్రెస్ నాయకులు కిష్టయ్య, సంగయ్య తదితరులు ఉన్నారు.



# చిల్డ్రన్స్ డే సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో
# కిడ్స్ విత్ ఖాకీపై అవగాహన

*** పాల్గొన్న విద్యార్థులు**

ఎల్లారెడ్డి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) : చిల్డ్రన్స్ డే సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఎల్లారెడ్డి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కిడ్స్ విత్ ఖాకీ పలు పాఠశాలల విద్యార్థులకు పోలీసులు రోజు వారీగా నిర్వహించే ముఖ్య విధులపై అవగాహన కల్పించారు. ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ ఎల్లారెడ్డి పట్టణంలోని జీవధాన్ హైస్కూల్‌కు చెందిన పదిమంది విద్యార్థులను డ్రంక్ అండ్ డ్రైవ్ విధులు, 100 డయల్ స్పందన, వివిధ రకాల కేసుల పరిశీలన వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలు దేశ భవితవ్య నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, వారి





భద్రత భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఫిర్యాదుల స్వీకరణ, 100 డయల్ కాల్ రిసీవ్ విధానం, పోలీసులు సంఘటనలపై ఎలా స్పందిస్తారన్న విషయాలను చూపించి అవగాహన కల్పించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ ఎలా జరుగుతుందో ప్రత్యక్షంగా విద్యార్థులకు ప్రదర్శించారు. పోలీసుల విధుల పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై 2 సుబ్రమణ్యం చారి, పోలీసు సిబ్బంది జీవధాన్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

*** ఎంపీడీఓ తాహెరా బేగం**

*** జీవదాన్ స్కూల్లో ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిలు**

ఎల్లారెడ్డి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) నేటి బాలలే రాబోయే కాలంలో దేశ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడే బావి భారత పౌరులు కావాలని ఎల్లారెడ్డి ఎంపీడీఓ తాహెరా బేగం అన్నారు. శుక్రవారం మండలంలోని జీవదాన్ హై స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరై ఎంపీడీఓ మాట్లాడుతూ చిన్నారులు చదువుతో పాటు కళలు నేర్చుకోవాలన్నారు. బాలలు భావి భారతావని నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు.




సమాజంలోని చెడుకు పిల్లలు దూరంగా ఉండాలని అందుకు తల్లిదండ్రుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని తెలిపారు. నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గం వైపు ఉసిగొల్పుతున్న మొబైల్ ఫోన్స్‌కు దూరంగా విద్యార్థులు ఉండాలని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ జోబీష్, ఉపాధ్యాయులు సతీష్, మాణిక్య ప్రభు, షాదుల్ల, స్మిత, భాగ్యలక్ష్మి, నిర్మల, శ్రీకాంత్, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






# గర్గుల్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో
# ఘనంగాబాలల దినోత్సవం

కామారెడ్డి రూరల్, నవంబర్ 14 ప్రజా జ్యోతి : ఈరోజు బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత గర్గుల్ పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ డే జరపడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలుగా భవ్య వ్యవహరించారు మిగతా ఉపాధ్యాయులుగా కీర్తి సాహితి అలకనంద శ్రీజ హర్షవర్ధన్ లోకేష్ సాత్విక్ రాజ్ రేణుక అవంతిక అలేఖ్య లిఖిత రాధిక ఈ కార్యక్రమంలో ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎల్లయ్య గారు విద్యార్థులను అభినందించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు వీరబ్రహ్మం శ్రీనివాసరావు శంకర్ రవికుమార్ సురేష్ దయానంద్ ప్రసాద్, సిఆర్పి రాములు పాల్గొనడం జరిగింది



# ఇందిరమ్మ ఇళ్ల కు ముగ్గు

బీబీపేట, మండల ప్రజా జ్యోతి, నవంబర్ 14 : బీబీపేట మండల కేంద్రంలో రెండవ విడత లో భాగంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల కు ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ మాట్లాడుతూ ఇట్టి ఇందిరమ్మ ఇళ్ళను సరైన కొలతలతో తొందర్లో నిర్మించుకోవాలని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ హృదయ కుమార్ మరియు స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ సెక్రటరీ రమేష్ కుమార్ మరియు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుతరి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మల్లు గారి మహేష్ సీనియర్ నాయకులు భూమ గౌడ్ అరుణ్ శర్మ మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# బీబీపేటలో కాంగ్రెస్ సంబరాలు

బీబీపేట మండల్, ప్రజా జ్యోతి, నవంబర్ 14 : బీబీపేట మండల కేంద్రంలో శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశానుసారం బిబిపేట మండలంలో గల ప్రధాన చౌరస్తా వద్ద భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులతో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రాత్రి 7 గంటల సమయంలో డిజె సౌండ్స్ తో ప్రధాన వీధుల గుండా డాన్సులతో ఊరేగింపుగా వెళ్లి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో బీబీపేట మండల అధ్యక్షుడు సుతారి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, డైరెక్టర్ తోట రమేష్, సీనియర్ నాయకులు భూమా గౌడ్, ఏంబరి వెంకటేష్, తోట నరసింహులు బీబీపేట మండల యూత్ అధ్యక్షులు మల్లు గారి మహేష్, మరియు కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

* డీఆర్డీవో సురేందర్

ఎల్లారెడ్డి, నవంబర్ 14(ప్రజా జ్యోతి) : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డీఆర్డీవో సురేందర్ అన్నారు. మండలంలోని అజామాబాద్, అన్నసాగర్ గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 17 శాతం లోపు తేమ వచ్చేలా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ధాన్యం వివరాలు ఏ రోజు ఆరోజే ఆన్ లైన్ లో ఎంట్రీ చేయాలని, అలాగే ట్యాబ్ ఎంట్రీ



వేగం పెంచాలని అయ కేంద్రాల సెంటర్ ఇంచార్జిలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ విజయలక్ష్మి, డీపీఎం సురేష్, ఏపిఎం రామ్ నారాయణ గౌడ్, గ్రామం సంఘం అధ్యక్షులు యమున, సీసీ రమేష్, రైతులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు 11వేల విరాళం

* ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి
* ప్రముఖ వ్యాపారవేత్తలు అస్పత్వార్ శ్రీనివాస్, విజయ్ భాస్కర్ రెడ్డి

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) : కామారెడ్డి జిల్లా మద్నూర్ బాలుర గురుకుల పాఠశాల అభివృద్ధి కొరకు 11వేల రూపాయల విరాళాన్ని బిచ్కుంద గ్రామానికి చెందిన



ప్రముఖ వ్యాపారవేత్తలు అస్పత్వార్ శ్రీనివాస్ , కాంగ్రెస్ రాష్ట్ర యువ జన నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి చదువుతోపాటు నైపుణ్యాలలో రాణించాలని తద్వారానే జీవితంలోని అంతిమ లక్ష్యాలను సాధించగలుగుతారని వారు అన్నారు. అనంతరం బాలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు పాఠశాల బోధన, బోధ నేతల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నాటు కోళ్లతో స్వయం ఉపాధి

* డీఆర్డీఓ సురేందర్

ఎల్లారెడ్డి, నవంబర్ 14(ప్రజా జ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తమ ఇండ్లలో నాటు కోళ్లను పెంచుకోవడం వాటి ద్వారా స్వయం ఉపాధి పెంపొందించుకోవచ్చని కామారెడ్డి జిల్లా డీఆర్డీఓ సురేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని అజామాబాద్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో నాటు కోళ్ళ పెరటి పెంపక మదర్ యూనిట్ కేంద్రాన్ని డీఆర్డీఓ సురేందర్ సందర్శించారు. గత 45 రోజులనుండి పెంచిన కోళ్లను మహిళ సంఘాల సభ్యులకు ఒక్కొక సభ్యులకి 20 కోళ్ళ యూనిట్ నాటు కోళ్లకు పంపిణీ చేశారు. నాటు కోళ్లకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉన్నందున



సంఘ సభ్యులకు అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు. మదర్ యూనిట్ ద్వారా లబ్దిదారుకు రూ.2 లక్షల 50వేలు మండల సమాఖ్య నుండి 50 పైసల వడ్డీకి అప్పు ఇవ్వడం వలన తాను కూడా లబ్దిపొందిన సభ్యురాలని పర్వీన్ తెలిపింది. ఇట్టి కార్యక్రమంలో అదనపు డీఆర్డీఓ విజయలక్ష్మి, డీపీఎం సురేష్, ఏపీఎం రామనారాయణ గౌడ్, సీసీ రమేష్ గౌడ్, మహిళలు పాల్గొన్నారు.

# కేరళ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

నాగిరెడ్డిపేట్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని కేరళ ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం వేడుకలను జరిపార. ఈ సంద ర్భంగా విద్యార్థులు చాచా నెహ్రూ వేషధారణ ధరించి చాచా నెహ్రూ జీవిత చరిత్ర గురించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు





నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవల గురించి, బాలల హక్కుల గురించి అవగాహన కల్పించారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని 550 మంది విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల జీమ్మీ పరీక్ష ప్యాడ్ లను ఉచితంగా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.



# పోలీసులతో పిల్లలు: ఎస్పి రాజేష్ చంద్ర

* **నేటి బాలలే రేపటి పౌరులు**
* **"కిడ్స్ విత్ కాకి" అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం**
* **సేఫ్ కామారెడ్డి తో రోడ్డు ప్రమాదాలు తగ్గాలి**

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : బాలల దినోత్సవం పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర 'కిడ్స్ విత్ కాకి' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముందుగా నిజం సాగర్ చౌరస్తాలో సుమారు 160 మంది విద్యార్థులతో రోడ్ సేఫ్టీ స్కిట్ ప్రదర్శన, రోడ్డు నియమాలు పాటించడం వల్ల పొందే లాభాలు, అందరికీ అర్థమయ్యే విధంగా తెలియజేయడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నిర్లక్ష్యంగా నడపడం వల్ల ఒక కుటుంబం ఎలా సర్వం కోల్పోయి రోడ్డు పాలు అవుతుందో, అలాగే చట్టబద్ధంగా ప్రయాణించే అమాయకులు కూడా ఎలా ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారో ఒక ప్రదర్శన రూపంలో చూపించారు. అదేవిధంగా నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతాయో ప్రత్యక్షంగా స్కిట్ ద్వారా విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర చేతుల మీదుగా జ్ఞాపికలు, బ్యాడ్జీలు విద్యార్థులకు అందజేయడం జరిగింది. అదేవిధంగా పోలీస్ కార్యాలయం పైనుంచి చూస్తే సేఫ్ కామారెడ్డి అనే స్పష్టంగా కనిపించే విధంగా విద్యార్థులు మరియు పోలీసు సిబ్బంది క్రమబద్ధతిలో నిలబడి ప్రత్యేక ప్రదర్శన చేశారు.






అనంతరం అందరి చేత రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు వారి జీవితాంతం గుర్తుండే ఒక మంచి బహుమతి ఇవ్వాలనే ఆలోచనతో 'కిడ్స్ విత్ కాకి' అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని. రోడ్డు భద్రత నియమాలు ఎంత కట్టుదిట్టంగా అమలు చేస్తున్నప్పటికీ ఎక్కడో అక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమంతో పిల్లలకు రోడ్డు మీద జరుగుతున్న ప్రమాదాల పట్ల అవగాహన రావడమే కాకుండా కుటుంబ సభ్యులతో దీని గురించి చర్చించి తల్లిదండ్రులతో వారి అనుభవాలను పంచుకోవడం వల్ల నేటి సమాజంలో మార్పు వస్తుందన్న ఒక సదుద్దేశంతో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, నేటి బాలలే రేపటి పౌరులు అన్న భావంతో వారి ద్వారానే ఈ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కార్యక్రమం రూపకల్పన జరిగిందని, పిల్లల ద్వారానే సేఫ్ కామారెడ్డి అనే నినాదానికి పునాదులు వేస్తూ ఈ సంవత్సరం అందరి కృషి వల్ల రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని సంకల్పంతో అందరూ కృషి చేసి ప్రమాద మరణాలను తగ్గించగలిగాం అని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ మాట్లాడుతూ... జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమానికి బాలల దినోత్సవం వేదిక కావడం చాలా అభినందనీయం అన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను నిజ జీవితం లో ఆచరణలో పెట్టుతూ, రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ, కుటుంబ సభ్యులకు వారు చెప్పడం ద్వారా సమాజంలో ఎంతో మార్పు కు దోహదపడుతుందనీ ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులు పోలీసు కార్యాలయం సందర్శనలో భాగంగా విద్యార్థులకు ఫింగర్ ప్రింట్, స్పెషల్ బ్రాంచ్, క్రైమ్ రికార్డ్స్, బ్యూరో వంటి విభాగాల పని తీరుపై సమగ్ర అవగాహన కల్పిస్తూ, తదనంతరం సైబర్ క్రైమ్ సంబంధిత అంశాలు, ఆన్లైన్ మోసాలు, భద్రతా, జాగ్రత్త వంటి విషయాలను వివరించారు. పోలీస్ కంట్రోల్ రూమ్ పనితీరును మరియు సంప్రదించాల్సిన నెంబర్లను కూడా తెలియజేశారు. డాగ్ స్క్వాడ్ సాయంతో గంజాయి, పేలుడు పదార్థాల లాంటి వాటిని ఎలా గుర్తిస్తారో ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు సమాజంలో ఎంత భద్రతగా, బాధ్యతగా మెసులుకోవాలి అనే విషయాలను చాలా సున్నితంగా ఆవిష్కరించడం చాలా గొప్ప విషయం. ఇలాంటి కొత్త ఆవిష్కరణల ద్వారా పిల్లలు జాగ్రత్తగా ఉంటూ, నలుగురిని ప్రభావితం చేసే విధంగా ఈ కార్యక్రమం రూపొందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, ఏ ఎస్ పి చైతన్య రెడ్డి, సంబంధిత డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కామారెడ్డి బీసీ ఆక్రోశ సభను
# విజయవంతం చేయాలి

* **బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా**



నాగిరెడ్డిపేట్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): కామారెడ్డి పట్టణంలో నేడు బీసీ రిజర్వేషన్లపై తలపెట్టిన బీసీ ఆక్రోశ సభకు బీసీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన మేరకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనీ అమలు చేసేవరకు వరకు పోరాటం ఆగదన్నారు. బీసీ రిజర్వేషన్ల ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నారని, 42 శాతం రిజర్వేషన్లు పొందేవరకు విశ్రమించేది లేదని, బీసీ రిజర్వేషన్ల జాప్యం సరైంది కాదన్నారు. చట్టసభలో ఉద్యోగ విద్య అవకాశాలో రిజర్వేషన్ల సాధనకోసం పోరాటం తప్పదని, రిజర్వేషన్ల కోసం తలపెట్టిన బీసీ ఆక్రోశ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.




## జూబ్లీహిల్స్ లో విజయం పట్ల ఎల్లారెడ్డిలో
# కాంగ్రెస్ సంబురాలు

ఎల్లారెడ్డి, నవంబర్ 14(ప్రజా జ్యోతి) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో, ఎల్లారెడ్డిలో పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చి పట్టణంలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ సంబురాలు చేసుకున్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత నిచ్చి కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని అందించారని ఇది దొరల పాలన అంతమై ప్రజాపాలన ప్రారంభమైనట్లుగా భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యాసాగర్, సాయిబాబా గౌడ్, శంకర్, సుధాకర్, వెంకట్, శ్రీనివాస్, సంతోష్, సాయిబాబా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు
# మరమ్మత్తులను మరిచిన అధికారులు

* రాకపోకలకు తీవ్ర అంతరాయం
* పట్టించుకోని అధికారులు

ఇందల్వాయి, నవంబర్. 14.ప్రజా జ్యోతి న్యూస్,( ప్రజా జ్యోతి న్యూస్ ): ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రంపల్లి మీదుగా వెళ్లే రోడ్డు.ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. రోడ్లకు మరమ్మత్తులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామం నుండి చంద్రయాన్ పల్లి మీదుగా వెళ్లే రహదారి త్రియంబక్ పేట్ పెద్దవాగు వంతెన వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా భారీ మొత్తంలో పూర్తిగా రోడ్డు ధ్వంసం అయింది. ఈ రోడ్డు వెంబడి రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్డు సౌకర్యవంతంగా లేక అవశలు పడుతున్నట్టు గ్రామస్తులు పేర్కొన్నారు. వ్యవసాయ పనుల కోసం రాత్రి వేళలో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు తెలిపారు. దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తులు చేయించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.





తమ గ్రామం నుండి చంద్రాయన్ పల్లి గ్రామం వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం లేక ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొనవాల్సి వస్తుందని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారిన మరమ్మత్తులు చేపట్టకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వాహనదారులు ప్రాణాలనరచేతిలో పెట్టుకొని ప్రయాణం సాగించాల్సిన దుస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల పరిస్థితి దుర్భరంగా మారిన ఇప్పటివరకు మండల ప్రత్యేక అధికారులుగాని ఆర్ అండ్ బి అధికారులు గానీ కోతకు గురైన ప్రమాదకరంగా మారిన రోడ్లను సందర్శించిన దాఖలాలు లేవని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండల అధికారులు గాని ఆర్ అండ్ బి అధికారులు గానీ గ్రామాల్లో ప్రమాదకరంగా మారిన రోడ్లను సందర్శించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు వాహనదారులు కోరుతున్నారు.



# ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన

* ఎస్ ఐ. అనిల్ రెడ్డి

కమ్మర్ పల్లి నవంబర్ 14 (ప్రజా జ్యోతి) : కమ్మర్ పల్లి మండలంలో సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోలీసు విభాగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. నిజామాబాద్ పోలీసులు కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు,కమ్మర్ పల్లి ఎస్సై అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మంగారి దేవాలయం జాతీయ రహదారి పక్కన శుక్రవారం సైబర్ సురక్షిత,జాతీయ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ , వెంకటేశ్వరు. కానిస్టేబుల్ బద్రి మాట్లాడుతూ, పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు,బ్యాంకింగ్ ఫ్రాడులు,సోషల్ మీడియాలో జరిగే దందాలకు లోన కాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అపరిచిత లింకులు, ఒటిపిలు,కాల్స్ పై నమ్మకం ఉంచరాదని,ఏవైనా సందేహాలు తలెత్తినప్పుడు వెంటనే మి సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

# కమ్మర్ పల్లిలో డయాబెటిక్ క్యాంపు

కమ్మర్ పల్లి, నవంబర్ 14, ప్రజా జ్యోతి : కమ్మర్ పల్లి మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ వద్ద డయాబెటిక్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్పల్లి ఆధ్వర్యంలో ఫ్రీ డయాబెటిక్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఇట్టి పరీక్షలను చౌటుపల్లి ప్రాథమిక కేంద్రం ల్యాబ్ టెక్నీషియన్ చిలివేరి పవన్ కుమార్ పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లుక్క గంగాధర్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రజలను పట్టిపీడిస్తున్న డయాబెటిస్ వ్యాధిని అరికట్టాలంటే అందరూ మానసిక ఉల్లాసంతో ఉండాలని కోరారు అలాగే ప్రతివారు ప్రతి మూడు నెలలకు ఒకసారి షుగర్ టెస్ట్ చేసుకోవడం ద్వారా వారి యొక్క డైట్ ను కంట్రోల్ చేసే



అవకాశం ఉందని చెప్పారు శారీరిక శ్రమ సంపూర్ణమైన ఆహారం తీసుకోవడం ద్వారా నియంత్రించే అవకాశం ఉందని తెలిపారు ఇట్టి వ్యాధి రోజున పెరుగుతున్న దృశ్య ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో లైన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్పల్లి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు ఈరోజు 130 మందికి టెస్టుల ద్వారా నిర్ధారించి వారికి అవగాహన కల్పించడం జరిగింది మునుముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్పల్లి కార్యక్రమంలో కార్యదర్శి రేవతి నలిమెల గంగాధర్ క్యాషియర్ తెడ్డు రమేష్ చింత ప్రదీప్ సుంకరి విజయ్ కుమార్ జగన్ రాహుల్ గణేష్ మరియు ప్రజలు పాల్గొన్నారు



# ఎడపల్లి మండలంలో సహకార సంఘం వారోత్సవాల ప్రారంభం

ఎడపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : ఎడపల్లి మండలంలోని జానకంపేట్, ఏడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సహకార వారోత్సవాల సందర్భంగా పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మిద్దె నరేందర్, పోల మల్లారెడ్డి లు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని అన్ని సహకార సంఘాలలో డీసీఓ ఆదేశాల మేరకు సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు సహకార సంఘాల ద్వారా విస్తృతంగా ప్రయోజనం పొందుతున్నారని, భవిష్యత్తులో కూడా సంఘాలకు మరింత సహకారం అందించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. సహకార సంఘాలు ఎల్లప్పుడూ రైతుల కోసం సిద్ధంగా ఉంటాయని, ఏ విధమైన సహాయం కావాలన్నా సంఘం ముందుండి పనిచేస్తుందని వారు తెలిపారు. సంఘాల అభివృద్ధికి పాలకవర్గంతో పాటు రైతులు, గ్రామ పెద్దలు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శులు గంగారెడ్డి, రాజారాం, డైరెక్టర్లు గద్ద సాయిలు, బిల్లా సాయిలు, ఒర్సు సాయిలు, గ్రామ పెద్దలు చిలుక నారాయణ, డాక్టర్ రాజలింగం, రేకులపల్లి రవి, ఒర్సు యాదగిరి, నర్సారెడ్డి, జబ్బర్, సిబ్బంది నరసయ్య, ప్రవీణ్, ఏడపల్లి సహకార సంఘ ఉపాధ్యక్షులు గాంధారి అనిల్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, ప్రభాకర్ గౌడ్, రావిచెట్టు కింది సురేష్, శ్రీనివాస్, జగన్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చౌట్ పల్లి పాఠశాల లో బాలల దినోత్సవం



కమ్మర్ పల్లి, నవంబర్ 14, ప్రజా జ్యోతి : స్వతంత్ర భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజును మన దేశంలో బాలల దినోత్సవం గా నిర్వహించడం జరుగుతుంది. కమ్మర్ పల్లి మండలంచౌట్ పల్లి పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. చాచా నెహ్రూ కి పిల్లల పట్ల ఉన్న ప్రేమను వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి నేర ఆంధ్రయ్య, ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## సిపి ఆదేశాల మేరకే సూచిక బోర్డులు ఏర్పాటు

* **ప్రమాదాల నివారణ హెచ్చరిక బోర్డులపైన అసత్యపు ప్రచారం మానుకోవాలి**
* **ఎస్సై జి సందీప్**

ఇందల్వాయి (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 14 : ఇందల్వాయి మండల కేంద్రంలోనిలో చంద్రాయన్ పల్లి పరిధిలో గల హైవే రోడ్డుకు ట్రాఫిక్ పోలీస్ వాహనం గుర్తుతోపాటు నెమ్మదిగా వెళ్ళుము అనే సూచిక బోర్డులు నిజామాబాద్ కమిషనరేట్ ఆఫ్ పోలీస్ శ్రీ సాయి చైతన్య ఆదేశాల మేరకు రహదారి పైన వెళ్తున్న వాహనదారులకు సూచికగా రోడ్డు పక్కన సూచిక బోర్డులు పెట్టడం జరిగిందని ఎస్ఐ సందీప్ తెలిపారు. హైవే రోడ్డుపైన వెళుతున్న వాహనదారులు ఈ యొక్క సూచిక బోర్డు చూసి వాహనాలను నెమ్మదిగా వెళ్లే విధంగా సూచిక బోర్డులు పెట్టడం జరిగిందన్నారు. పెట్రోలింగ్ వాహనం అక్కడ ఉన్నట్లుగా నెమ్మదిగా పొమ్మన్నట్లుగా సూచికలు ఏర్పాటు చేశారు. దీంతో దీంతో ప్రయాణికులను అప్రమత్తం చేయడానికి,ప్రమాదాల నివారణ కొరకు, ప్రయాణికుల యోగక్షేమల కొరకు ఈ బోర్డులు హైవే రోడ్ ప్రక్కన పెట్టడం జరిగిందన్నారు. దీనిని కొందరు యువకులు తప్పుడు ప్రచారం చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు సూచిక బోర్డు పైన తప్పుడు ఆరోపణలు చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై జి సందీప్ తెలిపారు. ప్రజల ప్రయాణాలను సురక్షితంగా కాపాడాలని భావంతోనే ఈ సూచిక బోర్డును పెట్టడం జరిగిందన్నారు. చంద్రంపల్లి గ్రామ పరిధిలో గల హైవే ప్రాంతంలో తరచుగా ప్రమాదాలు ఎక్కువ జరుగుతుండడం వల్ల ఈ సూచిక బోర్డులు పెట్టడం జరిగిందన్నారు. కొందరు ఆకతాయి యువకులు బోర్డు ఉండడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అసత్య ప్రచారాలు చేస్తున్నారని దీనిని అసత్య ప్రచారాలు చేసే వారు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అగంతకుల మాటలు ఎవరు నమ్మవద్దని ఎస్ఐ జి సందీప్ తెలిపారు.




## శ్రీ మాధవి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

ఎడపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ మాధవి పాఠశాలలో బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణలతో ఆకట్టుకుని సందడి వాతావరణాన్ని సృష్టించారు. ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం కిక్కిరిసి సందడిమయంగా మారింది.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించగా, ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి సురేష్ లు మాట్లాడుతూ చిన్నారుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధి కోసం పాఠశాల తరపున మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## చలి తీవ్రత ఆరోగ్యం జాగ్రత్త

* **గంగారం తండాలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన**



ఇందల్వాయి (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 14 : ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామంలో శుక్రవారం అంగన్వాడి టీచర్, శారద, ఆశ వర్కర్ జ్యోతి లు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ చలి తీవ్రత ఎక్కువ ఉన్న నేపథ్యంలో ఆరోగ్యం జాగ్రత్త అంటూ పలు సూచనలు చేశారు. చలి తీవ్రత గత రెండు మూడు రోజులుగా ఎక్కువ ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అవసరముంటే గాని బయటకు వెళ్ళవద్దని సూచించారు.ఎవరికైనా జలుబు, దగ్గు,దమ్ము,ఉన్నట్లయితే ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు.ప్రతిరోజు ఉదయం సాయంత్రం గోరువెచ్చటి నీరు తీసుకోవడం వల్ల దగ్గు దమ్ము జలుబు వంటి వాటిని నిర్మించవచ్చని సూచించారు అనంతరం ప్రజలకు, పారాసెటమాల్, డైక్లోపెనిక్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఇతర గోలీలు అందజేశారు. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చలికాలంలోనే దోమలు ఎక్కువగా ఉంటాయని దీనివల్ల మలేరియా ఫైలేరియా డెంగ్యూ వంటి జ్వరాలు రావడం జరుగుతుందని సూచించారు. ఇండ్లలో కొందరు కుళాయిలలో నీటిని ఎప్పటికప్పుడు నిలువ లేకుండా శుభ్రపరుస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారద,ఆశ వర్కర్ పాశం జ్యోతిలు ఉన్నారు.








## స్కూల్ పిల్లల చే చాచా నెహ్రూ జన్మదిన సందర్భంగా
## ట్రాఫిక్ అవగాహన ర్యాలీ




ధర్పల్లి (ప్రజా జ్యోతి) నవంబర్ 14 : బాలల దినోత్సవం సందర్భంగా దర్పల్లి పోలీసు వారి ఆధ్వర్యంలో స్కూల్ పిల్లల చేత ట్రాఫిక్ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రోడ్డు భద్రతా నియమాలు వివరించారు. నియమాలు పాటించిన వారికి పిల్లల చేత గులాబీ పువ్వు ఇప్పించి హెల్మెట్ ధరించని వారికి రోడ్డు భద్రతా నియమాలు పాటించని వారికి, పిల్లల చేత నియమాలు ఉన్న స్టికర్స్ ను ఇచ్చి ఈ నియమాలు పాటించాలని పిల్లలు వివరించారు. ఇట్టి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం రోడ్డు పైన హెల్మెట్ లేకుండా ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి వాహనాలు నడిపే వారికంటూ వాళ్ల ఇంట్లో, వారి కుటుంబం ఉంటారు నీ పైన ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారు, వారు జాగ్రత్తగా ఇంటికి చేరుకోవాలని ఇంట్లో ఎదురుచూస్తూ ఉంటారని, ఈ పిల్లలను చూసి అయినా వారి పిల్లలు గుర్తొచ్చి వారి కోసమైనా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, రోడ్డు ప్రమాదానికి గురై వారి కుటుంబం రోడ్డు పాలు కాకుండా జాగ్రత్త పడాలని SI కళ్యాణి అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించడం లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎస్సై కళ్యాణి అన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ హాట్ పబ్లిక్ స్కూలు పిల్లలు , కరస్పాండెంట్ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నేటి బాలలే రేపటి భవిష్యత్తు నిర్మాతలు










నిజామాబాద్ రూరల్, నవంబర్, 14 (ప్రజా జ్యోతి) : జీవితంలో బాల్యమనేది అమూల్యమైనదని బాల్య దశ బంగారు భవిష్యత్తుకు దేదీప్యమైన మార్గాన్ని చూపిస్తుందని, నేటి బాలలే రేపటి భవిష్యత్తు నిర్మాతలని సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల కరస్పాండెంట్ ఆర్ నర్సయ్య అన్నారు. భారత తొలి ప్రధాని, స్వాతంత్ర సమర యోధుడు,నవ భారత నిర్మాత, పంచ వర్ష ప్రణాళికల రూపశిల్పి భారత రత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 136వ జయంతి బాలల దినోత్సవాన్ని సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మొదటగా కరస్పాండెంట్ ఆర్ నర్సయ్య జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించినైనది. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.. సుంసంపన్న కుటుంబంలో జన్మించిన నెహ్రూ దేశ స్వాతంత్ర్యం కోసం జైలు జీవితం అనుభవించి బ్రిటీష్ వారి ఆగడాలను నిలువరిస్తూ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారని, భారతదేశ పునః నిర్మాణంలో, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణలో జవాహార్ లాల్ నెహ్రూ పాత్ర కీలకమైనదన్నారు . బాలల హక్కులు, వారి సంక్షేమం, వారి సంతోషం గురించి సమాజానికి అవగాహన కల్పించడమే బాలల దినోత్సవం ఉద్దేశమని నేడు పిల్లల బాల్యం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, సాంకేతిక ప్రపంచం, సామాజిక మాధ్యమాలు, స్మార్ట్ ఫోన్‌లు, కంప్యూటర్ల దుష్ప్రభావాలలో చాలా మంది పిల్లలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొని ఉజ్వల భవిషత్తును వృధా చేసుకుంటున్నారని తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా అవసరమయిన చైతన్య అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి పిల్లల్లో మంచి పరిణామం తీసుకు రావలిసిన బృహత్తరమైన భాద్యత సమాజానిదన్నారు. ఈ సంధర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేయనైనది.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను విశేషంగా ఆకర్శించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన నైన.ది

# సిరికొండ చౌరస్తాలో బైక్ పార్కింగ్ సమస్య... ప్రజలకు ఇబ్బందులు





నిజామాబాద్ రూరల్, నవంబర్, 14 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండల కేంద్రంలో గల తెలంగాణ చౌరస్తాలో బైక్ పార్కింగ్ సమస్య ప్రజలకు ఇబ్బందులు నిజామాబాద్ రూరల్ సిరికొండ చౌరస్తాలో హోటళ్లకు వచ్చేవారు బైకులను నేరుగా రోడ్డుపైనే నిలుపుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. ప్రధాన రహదారి అయి ఉండటం వల్ల ఈ ప్రాంతంలో ఎప్పుడూ వాహన రద్దీ ఎక్కువగా ఉంటుంది. అయితే, హోటల్ వినియోగదారులు నిర్దేశిత పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో రహదారిపై బైకులను నిలుపుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ పరిస్థితితో రోడ్డుపై రాకపోకలకు




అంతరాయం కలుగుతోంది,వాహనాలు వెళ్లే దారిలో రోడ్లపై బైకులు నిలిచి ఉండడంతో ఇబ్బంది అవుతుంది. ఉదయం, సాయంత్రం స్కూల్ విద్యార్థులు, మహిళలు, రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయి.అక్కడ ఉన్న స్థానికులుమాట్లాడుతూ.. ఎమ్మార్వో ఆఫీస్ కు వెళ్లేదారి ఇరుకుగా మారిందని అన్నారు. రోడ్డును దాటి వెళ్లే వారికిఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని, పోలీస్ శాఖ, పంచాయతీ అధికారులు వెంటనే పార్కింగ్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.అధికారులు హోటల్ యాజమాన్యాలతో మాట్లాడి పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలను ఏర్పాటు చేయేలా చూడాలని, రోడ్డు పై బైక్‌లు నిలుపితే చర్యలు తీసుకోవాలని నివాసితులు డిమాండ్ చేస్తున్నారు.



## ఎం.ఎ/ ఎం కామ్/ ఎమ్మెస్సీ నాలుగవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల

నిజాంబాద్ రూరల్: నవంబర్, 14 (ప్రజా జ్యోతి) : ఆగస్టు/ సెప్టెంబర్ లో నిర్వహించిన ఎం.ఎ/ ఎం కామ్/ ఎమ్మెస్సీ 32 కోర్సుల నాలుగవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను వైస్ ఛాన్స్లర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు ఆదేశాల మేరకు తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఏం యాదగిరి, కంట్రోలర్ ప్రొఫెసర్ కే సంపత్ కుమార్, ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్ లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కంట్రోలర్ లు, డాక్టర్ నందిని, డాక్టర్ శాంతాబాయి డాక్టర్ తోకల సంపత్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ పున్నయ్యలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

మోర్తాడ్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) : రాబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థినిలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మోటివేషనల్ స్పీకర్ ఈరవత్రి మారుతి అన్నారు. శుక్రవారం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ విద్యార్థులు మీరు జీవితంలో ఏమి సాధించాలన్న మీకు మీరే ఒక హీరోగా అనుకుంటూ మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు ఈ లక్ష్యాన్ని మీరు ఈ పాఠశాల స్థాయి నుండి మీరు మనసులు అనుకొనవలెను అలా అనుకోవడం వలన మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కూడా పాల్గొన్నారు



## సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ర్యాలీ నిర్వహించనున్నారు

ఇందల్వాయి, (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 14 : భారత గడ్డపై సిపిఐ పార్టీకి (100)వంద సంవత్సరాల మైలురాయిలో భాగంగా ఇందల్వాయిలో కరపత్రాల ప్రచారం చేయడం జరుగుతుందని కార్మిక సంఘం జరుగుతుందనిజిల్లా కార్యదర్శి సిహెచ్ సాయి గౌడ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బస్సు జాతర,బాసరలో ప్రారంభమై ఫకీరాబాద్,నవిపేట్ సారం గాపూర్,అర్సపల్లి, నిజామాబాద్,పాత గంజి,నుండి బోర్గంపి,మాధవ నగర్, ధర్మారం,నడిపల్లి,డిచ్పల్లి స్టేషన్ నుండి రెండు గంటల వరకు ఇందల్వాయి టోల్గేట్ దగ్గరకు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ సాయ గౌడ్, యాదవుల సంఘం నాయకులు గొల్ల శ్రీనివాస్, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ భారీ విజయం

* బోధన్‌లో అంబరాన్నంటిన బీజేపీ కార్యకర్తల సంబరాలు.

ఎడపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 244 స్థానాలకు జరిగిన పోలింగ్‌లో ఎన్డీఏ కూటమి 200 సీట్లకు పైచిలుకు మెజార్టీ సాధించడంతో దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విజయాన్ని పురస్కరించుకుని బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు పసుపులేటి గోపి కిషన్ నేతృత్వంలో కార్యకర్తలు టపాసులు కాల్చి, పరస్పరం మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోపి కిషన్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, దేశ భద్రతపై తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజలకు నమ్మకం పెరిగిందని అన్నారు. బీహార్ ప్రజలు ఓటు రూపంలో ప్రకటించిన తీర్పు మోదీ నాయకత్వానికి ఇచ్చిన మద్దతు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కోశాధికారి పప్పుల వేణు, కార్యదర్శి సప్పిల్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఎనుగంటి గౌతమ్ గౌడ్, అనిల్, ఫణి, ప్రీతం గౌడ్, బిల్లా విజయ్, సాగర్, శ్రీకాంత్, రాజు, పడాల శ్రీనివాస్, కుమారు, లోకేష్, ధర్మేందర్ సింగ్, పంజాబ్ సింగ్, పవన్ కళ్యాణ్, భాస్కర్, నవీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా నిర్వహించిన జాతీయ పిల్లల దినోత్సవం

ప్రజాజ్యోతి, నవంబర్ 14 : నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం లో చింతలూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలూరు నందు ఈ రోజు జాతీయ పిల్లల దినోత్సవం (నేషనల్ చిల్డ్రన్స్ డే) ను ఘనతగా నిర్వహించేడం జరిగింది ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వినూత్నంగా రెండు వరుసల్లో నిలువబడి దారిపొడవునా పూలు చల్లుతూతల్లిదండ్రులను ఆహ్వానించారు మరియు వినూత్న ఆటలను తల్లిదండ్రులకు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు మరియు విద్యార్థులతో వారి తల్లిదండ్రులు సహపంక్తి భోజనాలు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చన్నఉపాధ్యాయులు గంట అశోక్, రాజేందర్ ,గంగారాం , నర్సయ్య , బలిరాం , శ్రీనివాస్ ,ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం ఘనమైన వేడుక

బాల్కొండ ఆర్ సి, ప్రజా జ్యోతి, నవంబర్ 14 : నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో బాలల దినోత్సవం సందడి బోయ గల్లి ప్రాథమిక పాఠశాలల్లో చైల్డ్రెన్ డే వేడుకలు ఘనంగా భీంగల్ మండలం లోని ప్రభుత్వ, పాఠశాలలన్నింటిలో బాలల దినోత్సవం వేడుకలు శుక్రవారం ఆసక్తికరంగా, వినోదభరితంగా జరిగాయి. ప్రతీ పాఠశాల విద్యార్థులతో సందడి చేస్తూ, జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని గురువులు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా గుర్తుచేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళలో ఉపాధ్యాయుల ఆసక్తి విద్యార్థుల పైన విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో వారు కలిగి ఉన్న బాధను గుర్తుతెచ్చుకొని విద్యార్థులు ఉపాధ్యాయులకు లోబడి ఉంటామని విద్యార్థులు ఉపాధ్యాయులకు వందనం తెలియజేశారు. ఉదయం పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పిల్లల కోసం క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కథా వినోదాలు, పాటలు, నృత్యాలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు చిన్నారులకు చాక్లెట్లు, బహుమతులు అందించారు. గురువులు మాట్లాడుతూ పిల్లలే దేశ భవిష్యత్తు వారి విద్య, ఆరోగ్యం, భద్రత పట్ల సమాజం మరింత శ్రద్ధ చూపాలి. నెహ్రూ చూపిన పథంలో పిల్లల హక్కులను రక్షించాల్సిన బాధ్యత అందరిదీ" అని పేర్కొన్నారు. భీంగల్ మండలం లోని తదితర గ్రామాల పాఠశాలల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల కిలకిలలు పాఠశాలలన్నింటినీ సందడిమయంగా మార్చాయి. అభివృద్ధి కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొని పిల్లల్ని ప్రోత్సహించారు. బాలల దినోత్సవం సందర్భంగా మండలవ్యాప్తంగా పిల్లల ప్రతిభ వెలుగొందింది. పిల్లల చిరునవ్వులు పాఠశాలలన్నింటిలో పండగభాన్ని నింపాయి. ప్రధానోపాధ్యాయులు సత్య రమేష్ కుమార్ అశోక్ రవీందర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.






## జాతీయ బాలల దినోత్సవం

బాల్కొండ ఆర్ సి, ప్రజా జ్యోతి, నవంబర్ 14 : నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో బడా భీంగల్ గ్రామంలో బాలల దినోత్సవం సందడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చైల్డ్రెన్ డే వేడుకలు ఘనంగా భీంగల్ మండలం లోని ప్రభుత్వ, పాఠశాలలన్నింటిలో బాలల దినోత్సవం వేడుకలు శుక్రవారం ఆసక్తికరంగా, వినోదభరితంగా జరిగాయి. ప్రతీ పాఠశాల విద్యార్థులతో సందడి చేస్తూ, జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని గురువులు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా గుర్తుచేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళలో ఉపాధ్యాయుల ఆసక్తి విద్యార్థుల పైన విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో వారు కలిగి ఉన్న బాధను గుర్తుతెచ్చుకొని విద్యార్థులు ఉపాధ్యాయులకు లోబడి ఉంటామని విద్యార్థులు ఉపాధ్యాయులకు వందనం తెలియజేశారు. ఉదయం పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పిల్లల కోసం క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కథా వినోదాలు, పాటలు, నృత్యాలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు చిన్నారులకు చాక్లెట్లు, బహుమతులు అందించారు. గురువులు మాట్లాడుతూ పిల్లలే దేశ భవిష్యత్తు వారి విద్య, ఆరోగ్యం, భద్రత పట్ల సమాజం మరింత శ్రద్ధ చూపాలి. నెహ్రూ చూపిన పథంలో పిల్లల హక్కులను రక్షించాల్సిన బాధ్యత అందరిదీ" అని పేర్కొన్నారు. భీంగల్ మండలం లోని తదితర గ్రామాల పాఠశాలల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల కిలకిలలు పాఠశాలలన్నింటినీ సందడిమయంగా మార్చాయి. అభివృద్ధి కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొని పిల్లల్ని ప్రోత్సహించారు. బాలల దినోత్సవం సందర్భంగా మండలవ్యాప్తంగా పిల్లల ప్రతిభ వెలుగొందింది. పిల్లల చిరునవ్వులు పాఠశాలలన్నింటిలో పండగభాన్ని నింపాయి. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు హిందీ పండితురాలు ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారి బాధ్యతల స్వీకరణ

మాక్లూర్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి) : మాక్లూర్ ప్రజా పరిషత్ మండల ప్రత్యేక అధికారి గా రోహిత్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు మండల కార్యాలయంలో ఎంపీడీవో బ్రహ్మానందం, ఎంపీవో బాలమణి ఆయనకు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో, సీనియర్ అసిస్టెంట్, మండల సిబ్బంది, పాల్గొన్నారు.



## కమ్మర్ పల్లి లో తూనికల, కోలతల తనిఖీ



కమ్మర్ పల్లి, నవంబర్ 14, ప్రజా జ్యోతి : కమ్మర్ పల్లి మండల కేంద్రం లో శుక్రవారం రోజున తూనికల, కొలతల అధికారులు తనిఖీ లు నిర్వహించారు. పలు కిరాణా షాప్, రేషన్ షాప్, హార్డ్ వెరు, ఇనుప సామాను తదితర దుకాణాలలో తనిఖీ లు చిన్నట్లు జిల్లా అధికారి మహమ్మద్ సుజాతు అలి తెలిపారు. ఉదయం నుండి గ్రామాలలో తిరుగుతు షాప్ లలో తనిఖీ లు చేశారు.ఆయన వెంట సురేందర్ రావు, సత్యనారాయణ, లింగారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## బోధన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఘన స్వాగతం

ఎడపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : క్యాబినెట్ హోదాలో ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మొట్ట మొదటిసారిగా శుక్రవారం బోధన్ నియోజకవర్గానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి దారి పొడవున నీరాజనాలతో, పూలవర్షంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఎడపల్లి, బోధన్ పట్టణం సహా పలు గ్రామాల ప్రజలు డప్పులు, బ్యాండ్లతో ఉత్సాహంగా నాయకుడికి స్వాగతం పలికారు. సుదర్శన్ రెడ్డి వాహనయానం సాగిన ప్రతి ప్రాంతంలో స్థానికులు పుష్పగుచ్ఛాలు అందజేస్తూ హర్షధ్వానాలు చేశారు. యువత మోటార్ బైక్ ర్యాలీలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. తరువాత ఆయన బోధన్ పట్టణంలోని సభా ప్రాంగణానికి చేరుకోగా నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు సన్మానాలు చేసి స్వాగతించారు. నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని, ప్రజల ఆశీర్వాదాలు తనకు మరింత బాధ్యతను గుర్తు చేస్తున్నాయని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గంలో ఆయన పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక ప్రజలు ఆశలు వ్యక్తం చేశారు.

## పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

ఎడపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : కుటుంబ సభ్యుల ఒత్తిడి, బెదిరింపులు పెరగడంతో ఒక ప్రేమజంట స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన సంఘటన నిజామాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఎడపల్లి మండలం జమ్లం గ్రామానికి చెందిన యువకుడు ఇందల్వాయి గ్రామానికి చెందిన యువతి గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నారు. అయితే వారి ప్రేమను ఇరు కుటుంబాలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో వివాహం చేసుకొని తమ ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని భావించిన జంట, శుక్రవారం రాత్రి ఎడపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చి రక్షణ కల్పించాలని కోరారు. జంట ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఇరువురి కుటుంబాలను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీసులు మాట్లాడుతూ జంటను ఎవరూ వేధించకూడదని కుటుంబాలకు హెచ్చరించినట్లు తెలిపారు. అలాగే యువజంట భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

### తెలంగాణ ఆదర్శ పాఠశాల – కళాశాలలో

## తల్లిదండ్రుల సమావేశం, ఘనంగా బాలల దినోత్సవం




సిరికొండ మండల కేంద్రంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ఘనంగా తల్లిదండ్రుల సమావేశం బాలదినోత్సవాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు,విద్యార్థులు,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.కార్యక్రమాన్నిప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి ప్రారంభించి, విద్యార్థుల విద్య, ప్రగతి,హాజరు, అభ్యాసన పద్ధతులపై తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాలలో అమలు చేస్తున్న కొత్త విద్యా విధానాలు, డిజిటల్ లెర్నింగ్, నైపుణ్యాభివృద్ధి,కార్యక్రమాలు,ఫిజిక్స్ వాల,ఖాన్ అకాడమీ గురించి తల్లిదండ్రులకు సమగ్ర సమాచారంఅందించారు.విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల మధ్య విద్యార్థుల వ్యక్తిగత ప్రగతిపై ప్రత్యేక చర్చ జరిగింది. విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం పాఠశాలకు-తల్లిదండ్రుల సమన్వయం మరింత బలోపేతం కావాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంవిజయవంతంగా నిర్వహించేందుకుసహకరించినతల్లిదండ్రులకు, ప్రిన్సిపాల్ కృతజ్ఞతలుతెలిపారు. అనంతరం బాలదినోత్సవాన్నిపురస్కరించుకుని ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల లు వేసి జ్యోతి ప్రజ్వలన చేసికార్యక్రమాన్నిప్రారంభించడం జరిగింది.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నృత్యాలు, పాటలు, లఘునాటికలు,గీతాలు తదితర ఆకర్షణీయ ప్రదర్శనలతో కార్యక్రమం సందడి చేసింది. పిల్లలకు బహుమతులు పంపిణీ చేశారు. చిన్నారుల హక్కులు, వారి సృజనాత్మకత,ప్రతిభాభివృద్ధి గురించి ఉపాధ్యాయులు ముఖ్యమైన సందేశాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## బాలికలు చదివితేనే బంగారు భవిష్యత్తు

- **ప్రభుత్వ ముఖ్య సలహాదారు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి**







ఎడపల్లి నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, ప్రభుత్వ ముఖ్య సలహాదారులుగా నియమితులైన పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి బోధన్ నియోజకవర్గానికి తొలిసారి విచ్చేసిన సందర్భంగా శుక్రవారం ఎడపల్లి మండలంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలను సందర్శించారు. ముఖ్య సలహాదారుని స్వాగతించేందుకు ప్రిన్సిపాల్ గంగా శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఘనంగా ఆహ్వానించారు. శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలికలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. బాలికల చదువు, భోజనం నాణ్యతపై ఆయన సమాచారం తీసుకొని, చదువులో వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి, ఇంటర్ బాలికలు 100 శాతం ఫలితాలు సాధించాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు. 2024-25 లో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థినులను ఆయన అభినందించారు. "బాలికలు చదివితేనే బంగారు భవిష్యత్తు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, బిల్లా రాంమోహన్, ఈరెంటి లింగం, తాసిల్దార్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.